తపస్వి - క్రీడా/సినిమా

సత్యం.. సమాజం.. ప్రజల పక్షం..

వార్తలేగాక విలువల కోసం

సత్యం.. సమాజం.. ప్రజల పక్షం.. | సంపుటి : 1 | సంచిక : 234 | బుధవారం 2026 సెప్టెంబర్ 9 | పేజీలు : 8 | ధర : రూ. 5/-

ఖతర్నాక్ కార్లోస్.. క్వార్టర్స్ చేరిన అల్కరాస్

టామీ పాల్‌కు చెక్.. మరో టైటిల్ దిశగా స్పెయిన్ స్టార్

- 6-4, 6-3, 6-4తో పాల్‌పై వరుస సెట్లలో విజయం
- మెద్వేదేవ్, సిట్సిపాస్ ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి
- డిపెండింగ్ ఛాంపియన్ తిరుగులేని ఆధిపత్యం



న్యూయార్క్, సెప్టెంబర్ 8:

యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్లో డిపెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాస్ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాడు. అలవోక విజయాలతో మరో టైటిల్ దిశగా దూసుకెళ్తున్నాడు. లోకల్ ఫేవరెట్, అమెరికా ప్లేయర్ టామీ పాల్‌కు చెక్ పెట్టిన స్పెయిన్ స్టార్ క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టాడు. మరోవైపు టైటిల్ ఫేవరెట్లో ఒకడైన డానిల్ మెద్వేదేవ్, గ్రీస్ ప్లేయర్ స్టెఫనోస్ సిట్సిపాస్ ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టాడు. అవివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో రెండో సీడ్ కార్లోస్ **6-4, 6-3, 6-4** తో పాల్‌ను వరుస సెట్లలో చిత్తు చేశాడు.

పారా ఆర్చర్ల జోరు.. మిక్స్‌డ్‌లో శీతల్ రికార్డు గురి



- వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ (స్టేజ్ 3)లో భారత ఆర్చర్ల సత్తా
- శీతల్ దేవి ఫైనల్‌కు దూసుకెళ్లింది
- మరో ముగ్గురు ఆర్చర్లు పతక రేసులో

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:

స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ (స్టేజ్ 3)లో భారత ఆర్చర్లు అదరగొడుతున్నారు. యువ సంచలనం, జమ్మూ అమ్మాయ శీతల్ దేవి మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లగా మరో ముగ్గురు ఆర్చర్లు పతక రేసులో ఉన్నారు. సోమవారం జరిగిన కాంపౌండ్ సెమీస్‌లో శీతల్ 145-143తో భారత్‌కే చెందిన సరితపై గెలిచి విజడ సైడన్ (కజకిస్థాన్)తో ఫైనల్ ఆడేందుకు సిద్ధమైంది.

చెస్ విజేత రాజ్‌కుమార్

- ఆల్ ఇండియా ఫిడే రేటెడ్ చెస్ టోర్నమెంట్లో ఘన విజయం
- 9 రౌండ్లలో 8.5 పాయింట్లు
- ఒక్క గేమ్ కూడా ఓడకుండా అజేయం
- ట్రోఫీతో పాటు రూ.50 వేల నగదు బహుమతి



నాగ్‌పూర్, సెప్టెంబర్ 8: ఆల్ ఇండియా ఫిడే రేటెడ్ చెస్ టోర్నమెంట్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి పి. రాజ్‌కుమార్ విజేతగా నిలిచాడు. నాగ్‌పూర్‌లో జరిగిన టోర్నీలో మొత్తం తొమ్మిది రౌండ్లలో అత్యధికంగా 8.5 పాయింట్లు సాధించి ట్రోఫీ నెగ్గాడు. ఈ టోర్నీలో రాజ్‌కుమార్ ఒక్క గేమ్ కూడా ఓడకుండా అజేయంగా నిలిచి ట్రోఫీతో పాటు రూ.50 వేల నగదు బహుమతిని సొంతం చేసుకున్నాడు.

అఫ్ఘానిస్థాన్ టీ20 సిరీస్‌కు ముందు టీమిండీయాకు గుడ్ న్యూస్..

ఫిట్‌నెస్ సాధించిన స్టార్ ఆల్‌రౌండర్

- సెప్టెంబర్ 13 నుంచి మూడు టీ20ల సిరీస్
- ఫిట్‌గా ఉన్న వాషింగ్టన్ సుందర్
- బప్రూ లభ్యతపై ఉత్కంఠ కొనసాగుతుంది
- జట్టుకు కొండంత బలం సుందర్ రాక



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: అఫ్ఘానిస్థాన్‌తో సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టుకు పెద్ద ఉపశమనం లభించింది. గాయం నుంచి కోలుకున్న స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిటీనెస్ సాధించి అందుబాటులోకి రాగా, జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై మాత్రం ఉత్కంఠ కొనసాగుతోంది. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా గాయానికి గురైన సుందర్, తర్వాత జింబాబ్వే పర్యటనకు దూరమయ్యాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో సుదీర్ఘ రిపాబిలిటేషన్ తర్వాత ఆయన పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అఫ్ఘానిస్థాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో సుందర్ తుది జట్టులో కీలక పాత్ర పోషించనున్నారు.

తెలుగు సినిమాలు తమిళంలో ఆడట్లేదనడం కరెక్ట్ కాదు: హీరో కార్తీ



చెన్నై, సెప్టెంబర్ 8:

తెలుగు సినిమాలు తమిళంలో ఆడట్లేదనడం కరెక్ట్ కాదని హీరో కార్తీ అన్నాడు. మంచి వధ, కంటెంట్ ఉంటే భాపతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆడరిస్తారని వెల్లన్నారు. రెండు చిత్రపరిశ్రమల మధ్య మంచి సలబంధాలు కొనసాగాలని ఆకాంక్షించాడు.

ప్రభాస్ 'పార్వమి' పాటకు గ్లోబల్ క్రేజ్.. వైరల్‌గా చైనా డ్యాన్సర్ వీడియో



హైదరాబాద్, సెప్టెంబర్ 8:

ప్రభాస్ నటించన 'పార్వమ' పాటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తోంది. తాజాగా చైనా దేశానికి చెందిన ఓ డ్యాన్సర్ ఈ పాటకు సైప్యలు వేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రభాస్ క్రేజ్ మరోసారి గ్లామిక స్థాయికి చేరిందని అభిమానులు సంతోపం వ్యక్తం చ్యేన్నాడు.

ఇతర వార్తలు

- జాతీయం
- అంతర్జాతీయం
- రాష్ట్రాలు
- వ్యాపారం
- సినిమా
- క్రీడలు
- ఆరోగ్యం
- విశ్లేషణలు

ప్రతి వార్తలో మీతో..